మరిన్ని వార్తలు
ntnews.com లో చూడగలరు

గ్రాంట్లలో వివక్ష

- రాష్ట్రానికి వచ్చినప్పుడేమో ప్రగల్భాలు
- తీరా లెక్కలు చూస్తే అన్నీ బొక్కలే
- తొమ్మిదేండ్లుగా తెలంగాణపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష
- గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో ఏటేటా వివక్షే
- ఈసారి తొలి 5 నెలల్లో ఇచ్చింది 7%
- బీజేపీ పాలిత రాష్ట్రాలకు దండిగా నిధులు మంజూరు
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు కూడా మనకంటే ఎక్కువే కేటాయింపు

'తెలంగాణకు గత తొమ్మిదేండ్లలో లక్షల కోట్లు ఇచ్చాం. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రమే చేసింది.' అనేక వేదికలపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చెప్పిన మాటలివి. ఊకదంపుడు ఉపన్యాసాలు, మాయా మశ్చీంద్రలు మోదీకి కొత్తేం కాదు. అదే మంత్రాన్ని తెలంగాణలోనూ ప్రయోగించాలని చూశారు. కానీ, మోదీ చెప్పే వన్నీ పచ్చి అబద్ధాలేనని, ఆయన మాటలన్నీ ఉత్త 'కోతలే'నని మరోసారి రుజువైంది. రాష్ట్రాల్లో వివిధ పథకాల అమలుకు కేంద్రం 'గ్రాంట్ ఇన్ ఎయిడ్' రూపంలో సాయం చేస్తుంది. ఇందులో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకే అతితక్కువ నిధులు అందించినట్టు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) తాజా నివేదిక బట్టబయలు చేసింది. అంటే.. తెలంగాణపై కేంద్రం గత తొమ్మిదేండ్ల నుంచి చూపుతున్న వివక్షనే ఈ ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగిస్తున్నది.

హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ పుట్టుకనే ద్వేషిస్తున్న ప్రధాన నరేంద్రమోదీ.. రాష్ట్రాన్ని అడుగడుగునా అణగదొక్కాలని చూస్తున్నారు. గత తొమ్మిదేండ్లుగా తెలంగాణపై అన్నింటా వివక్ష చూపుతున్నారు. రాష్ట్రానికి వచ్చినప్పుడేమో తెలంగాణకు లక్షల కోట్లు కేటాయించినట్టు కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారు. అవన్నీ గాలి మాటలేనని తాజా నివేదికలో కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) బట్టబయలు చేసింది. దేశంలోని అన్ని రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు, కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన సాయాలు తదితర అంశాలతో కూడిన ఈ సమగ్ర నివేదిక ఇటీవలే విడుదలైంది. ఆ లెక్కల ప్రకారం.. తెలంగాణపై కేంద్రం మరోసారి అక్కసు వెళ్లగక్కింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో తెలంగాణకు రూ.41,001 కోట్లు అందుతాయని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. తదనుగుణంగానే బడ్జెట్‌లో అంచనాలు వేసింది. కానీ, ఆ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి కేంద్రం చేసిన సాయం రూ.13,179 కోట్లు మాత్రమే. ఇది రాష్ట్ర అంచనాలో కేవలం 32 శాతమే. ప్రస్తుం ఆర్థిక సంవత్సరం (2023-24)లోనైనా తెలంగాణపై కేంద్రం దయ చూపుతుందని ఆశిస్తుంటే.. మోదీ సర్కారు మళ్లీ అదే వివక్షను ప్రదర్శిస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో మొత్తంగా రూ.41,259 కోట్లు అందవచ్చని రాష్ట్రం అంచనా వేస్తే.. గత ఐదు నెలల్లో రూ.3,009.26 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇది రాష్ట్ర అంచనాలో కేవలం 7.29 శాతమే. తెలంగాణకు కేంద్రం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో ఆది నుంచే కోతలు పెడుతున్నది. ఏటేటా ఈ కోతలు మరింత పెరుగుతున్నాయి. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి కేంద్రం నుంచి రాష్ట్రానికి అందే గ్రాంట్ బడ్జెట్ అంచనాలో 50 శాతానికి మించకపోవచ్చని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.

మోదీ సొంతరాష్ట్రమైన గుజరాత్‌కు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.13,371 కోట్ల సాయం అందించిన కేంద్ర ప్రభుత్వం.. మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌కు గత 5 నెలల్లో ఏకంగా రూ.13,990 కోట్ల సాయం చేసింది. అదే సమయంలో తెలంగాణకు రూ.3,009 కోట్లు మాత్రమే విదిల్చింది. దీనితో పోలిస్తే గుజరాత్‌కు రూ.10,362 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.10,981 కోట్లు అధికంగా నిధులు అందించిన కేంద్రం.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు సైతం తెలంగాణ కంటే ఎక్కువగానే సాయం చేసినట్టు కాగ్ నివేదిక వెల్లడించింది.

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు పుష్కలం

తెలంగాణపై అడుగడుగునా వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం.. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మాత్రం పుష్కలంగా నిధులను అందజేస్తున్నది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు ఈ ఏడాది ఏప్రిల్-ఆగస్టు మధ్య గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.13,371 కోట్ల సాయం అందించింది. ఆ రాష్ట్ర బడ్జెట్ అంచనాలో ఇది 83 శాతానికి సమానం. ఇదే సమయంలో మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌కు రూ.13,990 కోట్లు (బడ్జెట్ అంచనాలో 14 శాతం), మధ్యప్రదేశ్‌కు రూ.11,966 కోట్లు, మహారాష్ట్రకు రూ. 8,062 కోట్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. మిగిలిన బీజేపీ పాలిత రాష్ట్రాలతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు సైతం తెలంగాణ కంటే మెరుగ్గానే సాయం అందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలోని తొలి 5 నెలల్లో రాజస్థాన్‌కు రూ.8,303 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కు రూ.5,792 కోట్లు, ఛత్తీస్‌గఢ్‌కు రూ. 3,453 కోట్లు, కర్ణాటకకు రూ.3,108 కోట్ల గ్రాంట్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో బీజేపీ నేతలు కాగ్ నివేదికతోనైనా కండ్లు తెరవాలని తెలంగాణ సమాజం ఆశిస్తున్నది.

గత తొమ్మిదేండ్లలో తెలంగాణకు అందిన గ్రాంట్

ఆర్థిక సంవత్సరం	మొత్తం అంచనా	ఏప్రిల్-ఆగస్టు మధ్య వచ్చిన నిధులు (రూ.కోట్లలో)	మొత్తం అంచనాలో శాతం
2015-16	12,400.24	3,784.68	30.52
2016-17	14,557.17	3,878.55	26.64
2017-18	26,857.67	3,785.83	14.10
2018-19	29,041.88	3,787.52	13.04
2019-20	8,177.75	3,468.00	42.40
2020-21	10,525.36	4,504.11	42.79
2021-22	38,669.46	4,183.56	10.82
2022-23	41,001.73	4,011.60	9.78
2023-24	41,259.17	3,009.26	7.29

ఈ ఏడాది బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఇచ్చిన గ్రాంట్

రాష్ట్రం	మొత్తం అంచనా	ఏప్రిల్-ఆగస్టు మధ్య వచ్చిన నిధులు	మొత్తం అంచనాలో శాతం
గుజరాత్	16,290.35	13,371.40	82.08
హర్యానా	9,590.48	4,946.72	51.58
నాగాలాండ్	8,018.82	2,774.16	34.60
త్రిపుర	11,265.57	3,325.68	29.52
మధ్యప్రదేశ్	44,113.15	11,966.24	27.13
మేఘాలయ	7,632.57	1652.29	27.11
ఉత్తరాఖండ్	20,893.15	4,721.76	22.60
ఉత్తరప్రదేశ్	1,01,203.30	13,990.51	13.82
మహారాష్ట్ర	6,2647.02	8,062.84	12.87

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు ఇచ్చిన గ్రాంట్

హిమాచల్‌ప్రదేశ్	13,048.68	5,792.05	44.39
రాజస్థాన్	33,981.74	8,303.86	24.44
ఛత్తీస్‌గఢ్	15,000.00	3,453.28	23.02
కర్ణాటక	18,005.00	3,108.90	17.27

నేడు చంద్రబాబు పిటిషన్లపై తీర్పు

హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై ఏసీబీ కోర్టు సోమవారం తీర్పు వెలువరించనున్నది. సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్ పిటిషన్ కూడా అదేరోజు విచారణకు రానున్నది. ఇదిలా ఉండగా పక్కా ప్లాన్‌తో చంద్రబాబు మాజీ పీఎస్ పెండ్యాల శ్రీనివాసరావు చౌదరి పరారీలో ఉన్నట్టు సీఐడీ పేర్కొన్నది. ప్రస్తుతం శ్రీనివాసరావు ప్రణాళికాశాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ గతంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసింది. అయితే, ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా అమెరికాకు పారిపోయాడని సీఐడీ పేర్కొన్నది. శుక్రవారంలోగా రాష్ట్రానికి తిరిగి రావాలంటూ ప్రభుత్వం ఈ-మెయిల్ ద్వారా నోటీసులు పంపింది. ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ కూడా పెండ్యాలకు నోటీసులు జారీ చేసింది.

యూరియా అక్రమాలపై చర్యలు

- నల్లగొండ జిల్లా వ్యవసాయ శాఖలో ముగ్గురి సస్పెన్షన్
- వారం రోజుల క్రితమే సూపరింటెండెంట్‌పై వేటు
- మరో ఐదుగురు అధికారులపైనా చర్యలకు అవకాశం

నీలగిరి, అక్టోబర్ 8: నల్లగొండ జిల్లా వ్యవసాయశాఖలో యూరియా సరఫరాలో అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. వారం క్రితమే సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయగా, తాజాగా మరో ముగ్గురు అధికారులను సస్పెండ్ చేస్తూ శనివారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. నల్లగొండ జిల్లాలోని పలు మండలాల్లో ఆగస్టులో సరిపడా యూరియా సరఫరా చేసినా కొరత ఏర్పడింది. దీంతో కలెక్టర్ ఆర్వీ కర్ణన్, డీఏవో శ్రవణ్‌కుమార్‌తో కలిసి సెప్టెంబర్ 7న సొసైటీలు, డీలర్లు, వ్యాపారుల వద్ద నిల్వలను పరిశీలించగా 2వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్టు వెల్లడైంది. బాధ్యులైన దేవరకొండ ఏడీఏ వీరప్ప, టెక్నికల్ ఏవో గిరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్‌ను సస్పెండ్ చేశారు. గత వారం సూపరింటెండెంట్ ఎం శ్రవణ్‌కుమార్ సస్పెండ్ అయ్యారు. మరో ఐదుగురు క్షేత్రస్థాయి ఉద్యోగులపైనా వేటు పడే అవకాశం ఉన్నట్టు సమాచారం.

ఉద్యోగులకు ఆరోగ్య వరం

› మొదటిపేజీ తరువాయి...

ఏర్పాటు చేసి ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి కొంత మొత్తాన్ని, అంతే మొత్తంలో ప్రతి నెలా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా ట్రస్ట్‌కు జమ చేయాలని పేర్కొన్నది. ఈ మేరకు తమ మూల వేతనంలో ఒక శాతం కాంట్రిబ్యూషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి గతంలో విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో పలు మార్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వారి ప్రతిపాదనలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

నిర్వహణకు ప్రత్యేక బోర్డు

నూతన ఆరోగ్య పథకం అమలుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఎంప్లాయి హెల్త్‌కేర్ ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగులు, పెన్షనర్లు తమ కాంట్రిబ్యూషన్‌గా ట్రస్టుకు ప్రతి నెల నిర్దేశిత మొత్తాన్ని జమ చేస్తారు. ఈ మొత్తం ప్రతినెల వారి వేతనం నుంచి ఆటోమెటిక్‌గా ట్రస్ట్‌కు బదిలీ అవుతుంది. ప్రభుత్వం అంతే మొత్తాన్ని మ్యాచింగ్ గ్రాంట్‌గా జమ చేస్తుంది. ఈహెచ్‌ఎస్ నిర్వహణకు ప్రభుత్వం ఇప్పటికే ఆరోగ్య శ్రీ ట్రస్ట్‌కు 15 పోస్టులు మంజూరు చేసింది.

- ట్రస్ట్ బోర్డుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తారు.
- ప్రభుత్వం తరఫున ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వైద్యారోగ్యశాఖ, విద్యాశాఖ, సాధారణ పరిపాలన శాఖల కార్యదర్శులు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆరోగ్యశ్రీ సీఈవో సభ్యులుగా ఉంటారు.
- ఈహెచ్‌ఎస్ సీఈవో సభ్యకార్యదర్శిగా ఉంటారు.
- ఉద్యోగుల తరఫున ఆరుగురిని, పెన్షనర్ల తరఫున ఇద్దరిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.
- విధాన నిర్ణయాలకు సంబంధించి బోర్డ్ సభ్యులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేస్తారు.
- ప్రభుత్వ ఉద్యోగిని సీఈవోగా నియమిస్తారు.
- పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలను ప్రత్యేకంగా విడుదల చేస్తారు.



ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి పేరు గడ్డం జ్ఞానేశ్వర్. నెహ్రూ జూపార్క్‌లో యానిమల్ కీపర్‌గా పనిచేస్తున్నాడు. ఉమ్మడి రాష్ట్రంలో మూడుసార్లు, తెలంగాణ ఏర్పాటయ్యాక ఒకసారి మొత్తంగా నాలుగుసార్లు పక్షవాతంతో ఇబ్బంది పడ్డాడు. దవాఖాన్ల చుట్టూ తిరిగి ఇప్పటి వరకు 10-15లక్షలకు పైగా ఖర్చుచేసుకున్నాడు. క్రమంగా కోలుకొని ఇంటిపట్టునే ఉంటూ ఫిజియోథెరపీ చేయించుకుంటున్నాడు. జ్ఞానేశ్వర్ భార్యకు ఫుడ్ ఇన్ఫెక్షన్ కావడంతో ఇటీవల దవాఖానలో చేర్చాడు. పరీక్షలు, చికిత్స కోసం రూ. లక్ష ఖర్చయింది. చిరుద్యోగి అయిన ఆయన దవాఖాన్ల చుట్టూ తిరిగి బిల్లులు కట్టలేక పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు ప్రభుత్వ ప్రకటించిన ఈహెచ్‌ఎస్‌తో తనకు ఎన్నడూ లభించనంత భరోసా దొరికిందని ఆయన సంతోషం వ్యక్తంచేశాడు. ఈహెచ్‌ఎస్ పథకంతో లబ్ధి పొందే వారిలో తమ కుటుంబమే ముందుంటుందని ఆయన చెబుతున్నాడు. ఇక దవాఖాన బిల్లుల నుంచి ఉపశమనం కలుగుతుందని, చింతలన్నీ దూరమవుతాయని ఆనందం వ్యక్తం చేశాడు. ఇంత మంచి పథకాన్ని ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నాడు.

ఉద్యోగుల కష్టాలన్నీ దూరం



2014 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లంతా ఈహెచ్‌ఎస్ పథకం కోసం వేయికండ్లతో వేచిచూస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఈహెచ్‌ఎస్ పథకాన్ని అమలుచేస్తామని అప్పటి సీఎం వైఎస్సార్ ప్రకటించారు. అయినా ముందడుగు పడలేదు. ఉద్యోగులకు నిరాశే మిగిలింది. అద్భుతమైన ఈహెచ్‌ఎస్ పథకాన్ని ప్రకటించి ఏ ముఖ్యమంత్రికీ సాధ్యంకాని దానిని సీఎం కేసీఆర్ సుసాధ్యం చేశారు. ఈ పథకంతో ఉద్యోగుల కష్టాలన్నీ దూరమవుతాయి. ఇటీవలే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, వెంటనే ఈహెచ్‌ఎస్‌ను ప్రకటించడంతో ఉద్యోగులమంతా సంతోషంగా ఉన్నాం. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

- మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

దేశంలోనే ఇది తొలిసారి



నూతన హెల్త్ స్కీం పథకాన్ని ఆమోదించినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు. ఉద్యోగులకు ఇలాంటి పథకం అమలు చేయడం దేశంలోనే ఇది తొలిసారి. ఈ పథకాన్ని ఎయిడెడ్, మాడల్‌స్కూల్, గురుకుల పాఠశాలల్లోని టీచర్లకూ వర్తింపజేయాలి.

- పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

80% పెన్షనర్లకు లాభం



ఈహెచ్‌ఎస్‌తో 80శాతం పెన్షనర్లు లబ్ధిపొందుతారు. పదవీ విరమణ పొందిన తర్వాత పెన్షనర్లు షుగర్, బీపీ వంటి అనేక రుగ్మతలతో బాధపడుతున్నారు. చాలీచాలని పెన్షన్‌తో కుటుంబాలను నెట్టుకొస్తున్న వారు ఆపదొచ్చి దవాఖానకు వెళితే లక్షలకు లక్షలు ఖర్చుచేయాల్సి వస్తున్నది. ఇలాంటి వాళ్లకు ఈహెచ్‌ఎస్‌తో భరోసా దొరుకుతుంది. పెన్షనర్ల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం.

-కే లక్ష్మయ్య, ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ చైర్మన్

ఈహెచ్‌ఎస్‌ను స్వాగతిస్తున్నాం



ఉద్యోగుల సంక్షేమం కోసం ఈహెచ్‌ఎస్‌ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ పథకంతో రాష్ట్రంలోని ఏడున్నర లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లాభం చేకూరుతుంది. ఈహెచ్‌ఎస్ స్కీంపై గతంలో సీఎం కేసీఆర్‌ను కలిసి విజ్ఞప్తిచేశాం. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు హెల్త్ స్కీంపై నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఉద్యోగుల సంక్షేమంలో ముందుండే ప్రభుత్వ.. పీఆర్సీ కమిటీని నియమించి, ఇప్పుడు కీలకమైన ఈహెచ్‌ఎస్‌ను నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగుల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం.

- వీ మమత, ఏనుగుల సత్యనారాయణ, టీజీవో అధ్యక్షప్రధాన కార్యదర్శులు

పాలసీల అవసరముండదు



ఉద్యోగుల ఆరోగ్య బాధ్యతలను ప్రభుత్వమే తీసుకుంటుందని సీఎం కేసీఆర్ ప్రకటించినట్టుగానే ఈ హెచ్‌ఎస్‌ను ప్రకటించడం సంతోషం. ఉద్యోగులుగా సేవలందించి అనారోగ్యం పాలై దవాఖాన్ల చుట్టూ తిరుగుతున్న ఎంతో మంది పెన్షనర్లకు ఈ పథకంలో ఉపశమనం కలుగుతుంది. ఇక నుంచి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవాల్సిన అవసరముండదు. ఉద్యోగుల పక్షాన ఉంటు న్న బీఆర్‌ఎస్, ప్రభుత్వానికి అండగా నిలుస్తాం.

- ఎండీ ముజీబ్ హుస్సేని, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు

ఇది తీపికబురు





ఇది ఉద్యోగులందరికీ తీపికబురు. వారి సంక్షేమంలో ఎప్పుడూ ముందుండే తెలంగాణ ప్రభుత్వం పీఆర్సీ కమి టీ ఏర్పాటు, ఈహెచ్‌ఎస్ పథకంతో మరోమారు తమది ఎంప్లా యీ ఫ్రెండ్లీ ప్రభుత్వమని చాటిచెప్పింది. ఈ పథకం రూపకల్పనకు కృషిచేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు ధన్యవాదాలు.

- మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్, హన్మంత్‌నాయక్, గ్రూప్ -1 అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం



నూతన ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని సీఎం కేసీఆర్‌కు ట్రెసా తరఫున అనేకసార్లు విజ్ఞప్తి చేశాం. ఉద్యోగులు, పెన్షనర్లు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కొత్తగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య పథకం అమలు చేయాలని నిర్ణయించడం హర్షనీయం. తాజా నిర్ణయంతో తమది ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వమని సీఎం కేసీఆర్ మరోసారి నిరూపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఉద్యోగులు, పెన్షనర్లకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి.

- వంగ రవీందర్ రెడ్డి, ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం



ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నూతన పథకాన్ని అమలు చేయడం సంతోషించాల్సిన విషయం. ఉద్యోగుల కోసం ఇంతమంచి పథకాన్ని ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు బీసీ ఉద్యోగుల పక్షాన తరఫున ధన్యవాదాలు.

- నామోజు బాలాచారి, తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ — ఇ-టెండరు నోటిఫికేషన్
టీఎస్ఆర్టీసీ టెండర్ నోటిఫికేషన్ ద్వారా కొత్తగా నిర్మించ తలపెట్టిన 445 కొత్త స్టాల్స్ కేటాయించుటకు ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో 40 ప్రదేశాలలో కార్పొరేషన్ బస్ స్టేషన్లు/బస్ డిపోలల్లో ప్రస్తావిత స్టాళ్లకు అంచనాలు పొందడానికి ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నది. నోటిఫికేషన్ నంబర్: C3/437(42)/2023-OPD(M&C) తేది: 07.10.2023. మరిన్ని వివరాల కొరకు మా వెబ్‌సైట్ https://tender.telangana.gov.in లేదా www.tsrtc.telangana.gov.in చూడగలరు మరియు ATM (P&E) వారిని Cell Number 9100998229 లో సంప్రదించగలరు.
సం/- ATM (P&E), Asst. Traffic Manager (M&C), TSRTC, Corporate Office, Musheerabad, Hyderabad-20
DIPR RO.No. 8000-PP/CL/ADVT/1/2023-24, Dt: 07.10.2023

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
ఆపరేషన్ సర్కిల్ : సంగారెడ్డి
సంక్షిప్త టెండరు ప్రకటన
సంగారెడ్డి సర్కిల్‌లో వివిధ పనుల కొరకు టెండరు స్పెసిఫికేషన్ నెం.లు: T-49/22-23 (ఓపెన్‌కు మార్చబడినది) & T-30/23-24 నుండి T-44/23-24 (కొత్త) ఆఫ్ SE/OP/సంగారెడ్డి ప్రకారం వివిధ పనుల కొరకు సంక్షిప్త టెండరు ప్రకటన. టెండర్ల కొరకు బిడ్ డాక్యుమెంట్ లభ్యత: 09.10.2023 నుండి. బిడ్ డాక్యుమెంట్ అమ్మకం ముగింపు: 17.10.2023న 17.00 గం.వరకు. బిడ్ దాఖలు: 18.10.2023న 15.00 గం.వరకు & తెరచుట: 16.00 గం.కు. టెండరు సవివరమైన సమాచారాన్ని వెబ్‌సైట్: www.tssouthernpower.com & http://tender.telangana.gov.in/ నుండి పొందవచ్చును. ఫోన్: 9490612311. ఇ-మెయిల్ ID: sesrdtsspdcl@gmail.com.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్ : సంగారెడ్డి, TSSPDCL
DIPR RO.No. 7948-PP/CL/ADVT/1/2023-24, Dt: 07.10.2023

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ
"టూరిజం హౌస్", #3-5-891, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029.
No. 25/SE/SB/TSTDC/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 07.10.2023
1. పని పేరు: సిద్దిపేట్ జిల్లాలో రంగనాయక సాగర్ వద్ద వాటర్ థీమ్‌పార్క్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్‌మెంట్స్ మరియు అమ్యూజ్‌మెంట్ రైడ్స్ అభివృద్ధి. అంచనా వ్యయం రూ.లక్షలలో: 800.00. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 09.10.2023. అర్హతగల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై బిడ్లు కోరబడుతున్నవి. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్: www.tender.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, TSTDC Ltd., హైదరాబాద్.
DIPR RO.No. 8002-PP/CL/ADVT/1/2023-24, Dt: 07.10.2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
G.O.Ms.No. 174 MA & UD Dept., తేది: 05.09.2023
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా G.O.Ms.No. 33, MA తేది: 24-01-2013 ప్రకారం జారీచేసిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్‌ను ప్రభుత్వం ఇందుమూలముగా చేస్తోంది. సంగారెడ్డి జిల్లా, కంది మండలం, కంది (గ్రా)లోగల సర్వే నం. 756, 780లోని 8195 చ.మీటర్లు (2.0250288124904863 ఎకరాలు) విస్తీర్ణం గల స్థలం ప్రస్తుతం G.O.Ms.No.33, MA తేది: 24-01-2013 ప్రకారం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం ప్రస్తుతం పబ్లిక్ మరియు సెమి-పబ్లిక్ వినియోగ జోన్ కొరకు కేటాయించబడినది. అది ఇపుడు నివాస వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచబడినది. పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున.
DIPR RO.No. 8008-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
G.O.Ms.No. 233 MA & UD Dept., తేది: 07.10.2023
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా G.O.Ms.No. 33, MA &UD తేది: 24-01-2013 ప్రకారం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్‌ను ప్రభుత్వం ఇందుమూలముగా చేస్తోంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, శామీర్‌పేట్ (గ్రా)లోగల సర్వే నం. 1258, 1259 లోని 31242 చ.మీటర్లు విస్తీర్ణం గల స్థలం ప్రస్తుతం G.O.Ms.No.33, MA &UD తేది: 24-01-2013 ప్రకారం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం ప్రస్తుతం పబ్లిక్ యుటిలిటీ వినియోగ జోన్ కొరకు కేటాయించబడినది. అది ఇపుడు నివాస వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచబడినది. పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున.
DIPR RO.No. 8047-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
G.O.Ms.No. 196 MA & UD Dept., తేది: 29.09.2023
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా G.O.Ms.No. 288, MA &UD తేది: 03-04-2008 ప్రకారం ప్రకటిత మాస్టర్ ప్లాన్‌లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్‌ను ప్రభుత్వం ఇందుమూలముగా చేస్తోంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామంలోగల సర్వే నం. 25/P & 26/Pలోని 1591.98 చ.మీటర్లు (1904 చ.గజాలు)విస్తీర్ణం గల స్థలం ప్రస్తుతం G.O.Ms.No.288, MA & UD తేది: 03-04-2008 ప్రకారం ఆమోదించిన కూకట్‌పల్లి జోన్ సెగ్మెంట్‌లో ప్రకటిత గతంలోని HUDA ఏరియా మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ జోన్‌గా కేటాయించబడినది. అది ఇపుడు నివాస వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచబడినది. పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున.
DIPR RO.No. 8014-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
G.O.Ms.No. 205 MA & UD Dept., తేది: 30.09.2023
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా G.O.Ms.No. 288, MA &UD తేది: 03-04-2008, తేది: 24-01-2013 ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్‌ను ప్రభుత్వం ఇందుమూలముగా చేస్తోంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ గ్రామంలోగల సర్వే నం. 215లోని 9881.29 చ.మీటర్లు విస్తీర్ణం గల స్థలం ప్రస్తుతం G.O.Ms.No.288, MA & UD తేది: 03-04-2008 ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం ప్రస్తుతం తయారీ వినియోగ జోన్ కొరకు కేటాయించబడినది. అది ఇపుడు మల్టిపుల్ వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచబడినది. పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున.
DIPR RO.No. 8020-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
G.O.Ms.No. 234 MA & UD Dept., తేది: 07.10.2023
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా G.O.Ms.No. 288, MA &UD తేది: 03-04-2008 ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ ZDP-2021లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్‌ను ప్రభుత్వం ఇందుమూలముగా చేస్తోంది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (M), బాచుపల్లి గ్రామం వద్దగల సర్వే నం. 55/A/A,55/A/B, 81 & 83లోని 21245.81 చ.మీటర్లు విస్తీర్ణం గల స్థలం ప్రస్తుతం G.O.Ms.No.288, MA &UD తేది: 03-04-2008 ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ ZDP-2021 ప్రకారం ప్రస్తుతం నివాస వినియోగ జోన్ కొరకు కేటాయించబడినది. అది ఇపుడు వాణిజ్య వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచబడినది. పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున.
DIPR RO.No. 8051-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
G.O.Ms.No. 220 MA & UD Dept., తేది: 07.10.2023
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా G.O.Ms.No. 33, MA &UD తేది: 24-01-2013 ప్రకారం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్‌ను ప్రభుత్వం ఇందుమూలముగా చేస్తోంది. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండలం, అనంతవరం గ్రామంలోగల సర్వే నం. 129, 131, 132, 133, 134, 143, 144, 145, 147లోని ఎ. 24-20గుంటలు లేదా 98738.5 చ.మీటర్లు విస్తీర్ణం గల స్థలం ప్రస్తుతం G.O.Ms.No.33, MA & UD తేది: 24-01-2013 ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన జోనింగ్ రెగ్యులేషన్స్ ప్రకారం మరియు ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం ప్రస్తుతం వ్యవసాయం/ కన్జర్వేషన్ లేదా గ్రీన్ బెల్ట్ జోన్‌గా కేటాయించబడినది. అది ఇపుడు నివాస వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచబడినది. పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున.
DIPR RO.No. 8035-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(3) క్రింద బహిరంగ ప్రకటన
(గవర్నమెంట్ మెమో నెం. 10814/Plg.I(1)/2023, తేది: 05.10.2023)
HMDA చట్టం 2008 (చట్టం నెం. 8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ G.O.Ms.No.288, MA , తేది: 3-4-2008 ప్రకారం ప్రకటిత ZDP-2021లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్ చేయుటకు ప్రతిపాదించబడినది.
మేడ్చల్-మల్కాజ్‌గిరి (జిల్లా) , శామీర్‌పేట (మం), పోతాయ్‌పల్లి (గ్రా)లో సర్వే నం. 76/పార్ట్‌లోని 48781.09 చ.మీటర్లు లేదా ఎ.12-02.18 గుంటల విస్తీర్ణంగల స్థలం G.O.Ms.No. 288 MA తేది: 03-04-2008 ప్రకారం ప్రకటిత ZDP-2021 ప్రకారం ప్రస్తుతం ఖాళీ ప్రదేశం వినియోగంగా కేటాయించిన దానిని ఇప్పుడు నివాస వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచుటకు ప్రతిపాదించబడినది.
పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సదరు ప్రతిపాదనలకు ఎవరేని వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరాలు/సూచనలు పరిశీలించబడతాయి. వారు తమ అభ్యంతరాలు/సూచనలను వ్రాతపూర్వకంగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి పదిహేను (15) రోజుల్లోగా M.C, HMDAకు గానీ లేదా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, MA&UD శాఖ, తెలంగాణ సచివాలయం, హైదరాబాద్ వారికి గానీ దాఖలు చేయవచ్చు.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున
DIPR RO.No. 8030-PP/CL/ADVT/1/2023-24, Dt: 08.10.2023

పురపాలక సంఘం -దుండిగల్::మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
లెటర్ నం. E1/Estimates/2023-24 టెండరు ప్రకటన తేది: 07-10-2023
దుండిగల్ పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగం-దుండిగల్ పురపాలక సంఘం పరిధిలో సి.సి.రోడ్లు నిర్మాణం, సి.సి.ప్యాచ్ వర్క్స్ మరియు HDPE పైప్‌లైన్స్ మొదలగు పనులు మునిసిపల్ సాధారణ నిధుల ద్వారా చేపట్టుటకుగాను 'e' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరనైనది. మొత్తం చేపట్టవలసిన పనుల సంఖ్య 89 పనుల విలువ రూ. 1001.00 లక్షలు. షెడ్యూలు :1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 09-10-2023 ఉ.గం. 10.30, 2. బిడ్ దాఖలు చేయు చివరి తేది: 16-10-2023 ఉ.గం. 10.30. ఇతర వివరములకు సంప్రదించుటకు సెల్ నెం. 9491388409 దుండిగల్ పురపాలక సంఘం కార్యాలయమందు సంప్రదించగలరు.
సం/- కమిషనర్, పురపాలక సంఘం, దుండిగల్
DIPR RO.No. 8060-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా.
No. E1/74/2023-24, 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 07-10-2023
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ ఫండ్స్ క్రింద అభివృద్ధి పనుల కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి దిగువ సంతకందారుచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుతున్నవి: పనుల సంఖ్య: 11, పని వ్యయం: రూ. 112.80 లక్షలు. 1) బిడ్ దాఖలు ప్రారంభ తేది: 09-10-2023న ఉ|| 10.30 గం. 2) బిడ్ దాఖలుకు ముగింపు తేది: 16-10-2023న మ|| 03.00 గం. సైట్‌ను 09-10-2023 నుండి వర్తింపుతో వెబ్‌లో చూడవచ్చును. పని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్: tender.telangana.gov.inలో చూడవచ్చును. తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణలను అన్ని పని రోజులలో, కార్యాలయ వేళలలో మున్సిపల్ ఇంజనీర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి కోరవచ్చును. AEE: 9121106496.
సం/- కమిషనర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్.
DIPR RO.No. 8063-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
G.O.Ms.No. 232 MA & UD Dept., తేది: 07.10.2023
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15లో సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా G.O.Ms.No. 288, MA తేది: 03-04-2008 ప్రకారం జారీ చేసిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2021లో పేర్కొన్న భూమి వినియోగానికి దిగువ వేరియేషన్‌ను ప్రభుత్వం ఇందుమూలముగా చేస్తోంది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, పుప్పాలగూడ గ్రామంలోగల సర్వే నం. 196, 197/A, 199, 200, 200/AA, 201, 202, 203, 204, 205 & 206లోని ప్లాట్ నం. 39, 40లోగల 738.28 చ.మీటర్ల విస్తీర్ణం గల స్థలం ప్రస్తుతం G.O.Ms.No.288, MA, తేది: 03-04-2008 ప్రకారం ఆమోదించిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ MDP-2021 ప్రకారం ప్రస్తుతం నివాస వినియోగ జోన్‌గా కేటాయించబడినది. అది ఇపుడు వాణిజ్య వినియోగ జోన్‌గా నిర్దిష్టపరచబడినది. పై వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున.
DIPR RO.No. 8041-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-10-2023

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, సంగారెడ్డి ఫోన్: 08455-270180
1. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నం. 10/2023-24 తేది: 06.10.2023
ఓ& ఎం-సంగారెడ్డి జిల్లా-పుల్కల్ (మం), సింగూర్ (గ్రా) నందు ఎం.బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్ట్‌లోని ఎర్త్‌బండ్ పై జంగిల్ క్లియరెన్స్ కొరకు మరియు టో డ్రెయిన్ నుండి సిల్ట్ తొలగింపు గురించి తేది: 10.10.2023 నుండి తేది: 17.10.2023 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది. పని అంచనా విలువ రూ. 35.32 లక్షలు. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫామ్ www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు తేది: 10.10.2023 నుండి చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్, సంగారెడ్డి
DIPR RO No.7959-PP/CL/Advt/1/2023-24, Dt: 07.10.2023